IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)

An International Open Access, Peer-reviewed, Refereed Journal

# జానపద విజ్ఞానంలో తెలుగు భాష

**డా. జి. వెంకట లాల్**
**తెలుగు ఉపన్యాసకులు**
**సి.యస్.టి.యస్ ప్రభుత్వ కళాశాల**
**జంగారెడ్డి గూడెం**

ఆనందో బ్రహ్మ యటంచు ప్రాచదువు సంతర్పద్ధి సూహించుృద్ధి మాహింపుమా" అని మను చరిత్రలో అల్లసాని వాని అల్లిక జిగిబిగి సమయం, సందర్భం ఏదైననూ ఆనంద మయం బ్రహ్మ బ్రహ్మమే ఆనందమయం అనునది మాత్రం ముఖ్యార్థం. "మానసో విజారో భామ" అంటే మనస్సులో కల్గిన ఒకానొక పరివర్తనే విజారం. ఆ వికారమే భావం. అనాదిగా వస్తున్న ఆచారాలకు ఆయువు పట్టు జానపద సాహిత్యం పుట్టుకతో పల్లె పట్టులే ఉనికి పట్టుగా గలవారు జనపరులు, తత్ సంబంధమైన సాహిత్యమే జానపద సాహిత్యం. ఆంగ్లములోని Folklore అను పదమునకు సమానార్థకముగా తెలుగు నందు "జానపద విజ్ఞానము" అను మాటవాడబడుతున్నది. జనపదమనగా పల్లె, ఆ జనపదమునందు ఉండేవారే జానపదులు. వారికి సంబంధించిన జ్ఞాన విజ్ఞానమే జానపద విజ్ఞానము. ఈ విజ్ఞానములో వారికి సంబంధించిన వాఙ్మయమే కాక జానపద కళలు, భాష, నృత్యము, సంగీతము, నాటకము, పాటలు, ఆటలు, జానపద వైద్య విధానము, జానపదుల ఆచార వ్యవహారాలు, వారి యొక్క అలంకరణ వస్త్రాధారణ మొదలగునవన్నీ చేరును. జానపద వాఙ్మయమున జానపద గేయములు, గేయ కథలు, సామెతలు, పొడుపు కథలు, గర్భాఖ్యాసాలు, మొదలగునవి కలసి చేరును. పురాణం, ప్రబంధం మెదలగునవి శిష్ట సాహిత్య మార్గమునకు చెందినవి. ఇవి సాగరికులలో పండిత లోకంలో పుట్టి ప్రచారం పొందుతాయి, కానీ జానపద సాహిత్యము ప్రజా సామాన్యములో పుట్టి వారిలో ప్రచారము పొంది జీవించును, ఇది జానపదుల మానసిక భావనా స్వరూపమును, సుఖదుఃఖములను, యధాతధంగా చిత్రించును.

"సంగీత సాహిత్యమని సరస్వతో కుచద్వయమ్. ఏకమాపాత మధురం జన్మరాలోచనామృతమ్ అనే శ్లోకం అర్వాచీన జానపద గేయాలలోని ఆపాత మధురమైన సంగీతం ఆబాలగోపాలాన్నీ ఆకట్టుకొంటుంది. పండుగ పబ్బాలలోనో, పని పాటు బందునో, కష్టసుఖాలందునో సాంఘిక సంఘటనలను కలగాపులగం చేసి ఎదుటివారి హృదయాన్ని ద్రవీభూతల చేయునట్లు జానపదుల నోట ధారావాహికంగా వెలువర్ణ జానపద గేయాలు యత్యక్షకాలో నిర్ధారించడం ఆవశ్యకం. మొల్ల తన రామాయణంలో కవిత్వపు తీరుతెన్నులను గూర్చి "చక నోరు తీయన యగురీతి తోడ వద్ద మెల్ల తోచకున్న గూఢ శబ్దములను గూర్చిన కావ్యంబు మూగ చెవిటి వారి ముచ్చటగును" అని తేటతెలుగులో తెలియజేసింది. చదువగానే అర్థ స్ఫురణ కావాలనీ పేర్కొన్నది. అంటే ఇతరుల వలన వినిపనూ కన్ననూ, భావం, సుబోధం, సులభగ్రాహ్యం కావాలన్నది. లాక్షణికుల మతం అదే జానపద సాహితీ గతం తెలుగు జానపద విజ్ఞానం సృజనాత్మకమైన వాఙ్మయం, హృదయములో హత్తుకొని పోయేదే కాకుండా భావమునకూ యదార్థమునకూ గల పల్లకి మోయును. పదాలు స్పష్టంగా వినిపించకపోయినా, ఆ పదాలు బుద్ధ కుక్కకపోయినా, అర్థంబనగాహన

కాకపోయినా తల ఊపించే సొగసైన ధ్వని, లయబద్ధమైన పదగమనం ఈ సాహిత్యంలో గల ముఖ్యమైన ఆస్తిగా చెప్పుకోవచ్చు. " పుట్టం కొద్దీ పురుషుడు దానం కొద్దీ బిడ్డలు" అని పెద్దల మాట. పుణ్యప్రదమైన వ్రతాలు, ఆ వ్రతాలు నోములు అర్చనలు, ప్రదక్షిణలు, తదనంతర దానాలు చేయడమనేది అప్పుడప్పుడు సామాజిక జీవన సరళిలో చూస్తుందడం కద్దు. భారతీయ సాహిత్యం ఇందుకు నిదర్శనం. "నోములు నోదినమ్మలు మనోరథముల్ తయవాద" అని మను చరిత్రలో వరూధిని చేత అల్లసాని పెద్దన గారు నోముల ప్రాముఖ్యతను ప్రార్ధిశను ఆరుణోదయం కావడం తరపు ఇంటింటా తులసి కోటలు వద్ద తడి బట్టలతో మడిగట్టిన మగువలు దీపాలు, ధూపాల పరిమళం, కనుల పండుగ చేయు పూజా విధానం, దీనులకు విందు చేయం గేయగాన విధానం తులసి దీనుల మాతకు ఉరకం వడ్డించడం, పసుపు, కుంకుమ, పుష్పాలతో అర్చన చేయడం వంటి భక్తి ప్రవత్తులను గూర్చి తెలియజేయు ప్రక్రియ - తులసి పాట తనువును అణువణువు పులకరించేటట్లు, శసనుతాను మరచి తన భక్తి ధరితహృదయాన్ని భగవదర్పితం చేయడం కనిపిస్తుంది. క్రమ పద్ధతిలో జరుగు తులసి పూజా కార్యక్రమంలో ఆనోట ఈనోట అక్కడక్కడా కొన్ని చక్కని గేయాలు నేటికీ వినబడుతున్నాయి.

అందులో మచ్చుకు ఒక దాన్ని పరిశీలిద్దాం... దుకు గోవిందరాయ కూర్మాము తానాలు: - ఉదక మొద్దించితే గోవిందరా మొక్కలు తులసికి ముఖలింగ తావాలు చేసివచ్చిన ఫలము ఉదక మొందితే. చేసివచ్చిన ఫలము పుణ్యగిరి తానాలు పండిన తులసికి చేసివచ్చిన ఫలము చేసివచ్చిన ఫలము చేసివచ్చిన ఫలము గేయంలో అరసవిల్లి శ్రీముఖలింగం, శ్రీకూర్మం, శ్రీకాకుళం జిల్లాలో ప్రసిద్ధి చెందిన క్షేత్రములు ప్రస్తావన కలదు, " పుట్టుకుపోతే పుణ్యగిరి, దక్కకపోతే ధర్మవరం ఆన సామెత పుణ్యగిరి అనే క్షేత్రం వలననే వచ్చింది, అతిచిన్న మొక్క నుండి ఆకులు (దళాలు) జంటలు (కొమ్మలు) వేయడం, పుష్పించడం, కాయలు కాయడం ఫలించడం అంటే దినదినాభివృద్ధి కరమైనటువంటి ఎదుగుదలలో ఉదకం = అనగా నీళ్లు వేయడం. వలన వచ్చు ఫలితాలు పై తులసి పాటలో ప్రస్ఫుటమగుతున్నాయి. కోటలో తులసమ్మ కొలువున్న తీరు కోరి కొలిచే వారి కొంగు బంగారం ఇది భారతీయ సంస్కృతి ప్రవచించిన పరమసత్యం, పౌరాణికుల ద్వారా భక్తి మహాత్యాన్ని తేటతెల్లంగా వర్ణిస్తూ గోవింద రామనామాలను కూడా కోడించి గానం చేయడం గమనించదగినది.

సాహిత్యాన్ని తెలుసుకున్న జానపదులు ధన్యులు, తెలుసుకోవడమే కాక తమతరం నుండి తర్వాతి తరం వారికి ఇలా తదితరాలకు భక్తి భావనతో పాటు జానపద సాహిత్య సంపదను అందిస్తూ వస్తున్నారు. సర్వ సంపత్ ప్రధాత, పరమ పునీత అయిన తులసిమాతను పూజించడం జన్మధన్యత చేసుకోవడమే. పై గాయాలలో తులసి గోప పరదచ్చినం (ప్రదక్షిణం) నీకిస్తానమ్మా: ఒంటి పరదల్చినం నీకిస్తినమ్మా: గోవిందు సన్నిధి నాకియ్యుమమ్మా. వైకుంఠ సన్నిధి నాకియ్యమమ్మా: రెండు పరదల్చినం నీకిస్తానమ్మా | మూడు పరచ్చిదనం నీకిస్తినమ్మా నాల్గు పరదచ్చినం నీకిస్తానమ్మా -ఐదు పరదచ్చినం నీకిస్తానమ్మా ఎని పరదచ్చినం నీకిస్తానమ్మా నిందారు సంపదలు నాకియ్యవమ్మా ముత్తునైదువ తనము నాకియ్యవమ్మా నవధాన్యరాశులును నాకియ్యవమ్మా అత్త గల పుత్రున్ని నాకియ్యవమ్మా వెన్నుని ఏకాంత సేవియ్యుమమ్మా యమునిచే బాధలు తప్పించుముమ్మా తోడుతా కన్యలను తారీయుమమ్మా తొమి వరదర్శనం నీకిస్తానమ్మా పదో పరదచ్చినం నీకిస్తినమ్మా పద్మాక్షి నీసేవ మాశీయముమ్మా పుణ్యస్త్రీలు పాడితే పుత్రసంతానం మాయింట వెలుగై వర్ధిల్లుమమ్మా వెధవలు పాడితే ఏకాశిమరణం తులసి మాతకు ప్రదక్షిణం చేస్తూ తమ కాంక్షలను నివేదిస్తారు. ఈ ప్రదక్షిణ గేయంలో భావ సౌందర్యం పరిపుష్టంగా కనిపిస్తుంది. ఒక్కో ప్రదక్షిణకు ఒక్కో కోరిక నెరవేర్చమని అభ్యర్ధనం జానపద సాహిత్యం – కోటపాటు ప్రసవానంతరం తొమ్మిది దినాల స్నానం తరువాత పిల్లల్ని ఉయ్యాల్లో వేయడం మన తెలుగు వారికి మొదట నుంచి వస్తున్న సంప్రదాయాల్లో ఒకటి. దీనినే బారసాల, బాలసారె అంటారు. ఈ సందర్భంలో అన్నమయ్య గారి గీతమైన

" తో అచ్చుతానంద జోజో ముకుంద, కాలి పరమానంద రామ గోవింద జోజో పాడడం పరిపాటి, అన్నమయ్యకు ముందే పోతన గారి జోలపాట ప్రస్తావన ఈ క్రింది రచనలో శ్రీకృష్ణుణ్ణి గమనించవచ్చు.

"జోజో కమలదళేక్షణ జోజో మృగరాజ మధ్య జోజో కృష్ణా జోజో పల్లవ కరసర జోజో పూర్ణేందు వరస జోజో అనుచున్ ". అందులో భాగంగా జానపదుల జోలపాటను ఒకసారి పరికిద్దాం. -కొండపాట్లు! గట్టు కింద కోనేరు సరుమ అన్నా! ఏడవకు లవగన్నా! ఏడవకు అయ్యోజ్య బాలుడా! అయ్యా ఏడవకూ పాపన్న నినుగన్న బండా దాటునగా ఇట్నుంచి ఉన్న ఇంద్రుణ్ణి చాయ అన్నించి ఊ చంద్రుని రాయ " నీను ఎత్తను ఏడవకూ ఏడిస్తే నిన్నెవ్వరెత్తుకోదయ్యా మేనత్త శాంతమ్మ వచ్చేను - ఏడవకు నిను ఎత్తేసు ఏడవకూ..! అన్నా! ఏడవకూలవు గన్నా! ఏడవకూ కుశవన్నా ఏడవకూ - నాయనమ్మ కంసల్యా వచ్చేను ఏడవకూ కప్పుడు మొక్కడం ఆచారం ప్రకారం 9 గానీ, 12 గానీ దినాలనాడు స్నానం చేసి బిడ్డను ఊయల వేసిన తరువాత ఆనాటి సాయంత్రం కప్పుకు మొక్కు చెల్లిస్తారు. ముత్తయిదువులతో కలసి బాలింతరాలు పసుపు కుంకుమ, వడపప్పు, పల్లెంలో ఉంచుకొని చెరువుకు గానీ, బావి వద్దకు గానీ వెళతారు. మూడు పిడికిళ్ళ మట్టిగానీ, ఇసుక గానీ ఒడ్డురి తీసి నివేదిస్తారు. పేరంటానికి వచ్చిన ముత్తయిదువులను పసుపు కుంకాలతో అలంకరించి, దండం పెడతా.. వాళ్ళు. దీవెనలతో మట్టి లేక ఇసుక ముద్దల్ని మరల గంగలో కలుపుతారు. దీన్నే కప్పుడు మొక్కడం అంటారు. అనంతప్పురం ప్రాంతంలో బానికి వెళ్ళడం ' అంటారు. కప్పుకు మొక్కే సమయంలో పాడే గేయం అడవిలో అమ్మయ్యా కల్లూలేని మునివాడు. కప్పాకి మొక్కంగా సుతుల మదిగున్నాది. ఎల్లి (ల్రై) అమ్మయ్యా చెమకో పిల్లలుపట్టి ఎల్లెల్లి వాతల్లి కోతులున్నాయి. దాటుతున్నాయి. తలెత్తి సూన్ ఈ కొమ్మకోతూలే చెముక పిల్లలు జారి ఎవ్వరని సూతువె ఆ కోమ్మ కనిదాటి దరి మీదపడితేనె ఎర్రి సీతమ్మ అప్పుడే సీతమ్మ యామాట విన్నాది. కన్న బుద్ధి దరిమీద యాకుండ నాకు మరిలేదు. మాలుకని వచ్చింది. తండ్రికీ చెప్పాక బాయి (వి) వద్ద కుమార్ - చెంగు చెంగున దాటి. దోసెడు పసుపు కల్ల కందానమౌన బొమ్మల కందానమైన కాటికి పెట్టేను. దరిమీద యాకుంద ముదుకు మీదకుండ - జ్ఞాసపడం : పురాతన సంస్కృతి నిలయాలు జానపద గేయాలు - పల్లె ప్రజలు సామాన్యంగా నిరక్షరాస్యులుగా ఉన్ననూ వారి జీవన సాఫల్యానికి కావలసిన చతుర్విధపురుషార్థాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని ప్రసాదించునవి జానపద గేయాలే. ఇది మన పురాణేతిహాసాలకు విస్తృత వ్యాఖ్యానాలు అనడం సమంజసము, సముచితలను, జానపద గేయాలను రక్షించుకోవడమే అంటే మన జాతీయ సంస్కృతిని, సంప్రదాయాల్ని, మన వ్యక్తిత్వాన్ని సంరక్షించుకోవడమే కాదు భారతదేశంలో ఉన్న అనేక వర్గాల, జాతుల, ప్రాంతాల సంస్కృతులను, అనగా ఆచారవ్యవహారాలను, సంప్రదాయాలను, ఆకలింపుచేసుకోవడం కూడా. జానపద గేయ సాహిత్యాన్ని ఒకసారి మనసుపెట్టి పరికించిన, పరిశీలించిన అవి భక్తి, భుక్తి, రక్తి, శక్తి, ముక్తి దాయకాలని చెప్పకతప్పదు.

జానపద గేయాలలో జానపదులు కష్ట సుఖాలు, మంచి చెడ్డలు, ఉత్సాహ ఉద్రేకాలు, ఆవేదనా,ఆనందాలు ఉపదేశాదేశాలు, ప్రేమాభిమానాలు చిత్రింపబడి చిరమైన, స్థిరమైన యశోభాసితాలుగా గోచరిస్తాయి. జానపద గేయాలు కేవలం జనపదాలలో ఉన్న జీవనానికి గాక శాశ్వతమైన, సహజ సుందరమైన, మధురమనోవిజ్ఞమైన సహజీవనం, సాహిత్యం, నైతిక, ఆధ్యాత్మిక విలువలకు సర్వవిధాల అలంబనాలు, ఆయా జాతులను, వర్గాలను, కులాలను, ఒక త్రాటిపై నడిపించి ఆశలతో, ఆశయాలతో అనుసంధానం చేకూర్చి ఆత్మ శాంతినే కాదు విశ్వశాంతిని తద్వారా వసుదైక సమాజ స్థాపనకు జానపదాలు కారణాలవడం సత్యదూరం. కాదంటారు విజ్ఞులు, జానపదుల మన్య పలకాలపై చెరగని ముద్రవేసిన సన్నివేశాలు చిలవలు పలవలతో చిత్ర విచిత్రాలు కథలుగా, సర్వేసర్వత సర్వ గాథలుగా వ్యాప్తం కావడమే సరికదా వాటి తలపు విడిపోని అరుణారుణ కిరణాలు, సంధ్యా రాగాలు, తటిల్లతలు, మేఘమాలికలు, పరవళ్లు తొక్కిన నదీనదాలు, జలపాతాలు పక్షుల కిలకిల రవాలు, వివిధ రకాల గీతాలు, సంగీతాలాపాలు, వాన జల్లు, తడిసే ఒళ్లు మిరుమిట్లు గొలిపూ అందమైన పడతుల కళ్లు, అచ్చమైన,

స్వచ్ఛమైన, తెలుగుదనం, తెగువదనంతో తొణికిసలాడేటట్లు వారి ధ్యాసలో, బాసలో, యాసలో సనాతన వాసన ప్రస్ఫుటంగా స్ఫురించేట్లు జానపద గేయాల్లో గోచరిస్తాయి.

## ముగింపు:

-ప్రపంచ దేశాల నాగరికత అనాది కాలం నుండి నేటి వరకూ గల తీరు తెన్నులను ఒకసారి దృష్టి పెట్టి పరిశీలించినచో ప్రస్తుతం ఉన్న నాగరికత ఒకనాటి అనాగరికత స్థితి నుండియే అంచెలంచెలుగా అభివృద్ధి చెంది నేటికిలా రూపుదిద్దుకొంటుందనడం సత్య సమ్మతం, అలాగే భాషా సాహితీ చరిత్రలు కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందినవే. పామరులు అనగా విద్యాగంధం, నాగరికత బంధం లేని ప్రాంతాలలో ఉన్న జనసముదాయం. వీరినే జానపదులని వేదకాలం నుండి పిలవడం జరిగింది. జానపదుల భావాలను, రాగరూపంలో అందించు సాహిత్యమే జానపద సాహిత్యం. కనుక పల్లె పదాలే ఉనికి పట్టుగా ఉన్నవారు జానపదులు వారికి చెందిన నాగరికత, జానపద సాహిత్యం అని రూఢి అర్థాన్ని పొందింది.

నాగరికత నుండి నాగరికత, జానపద సాహిత్యం నుండి గ్రాంధికం లేక ప్రౌఢ సాహిత్యం రూపు చాల్చాయనడం వివాదం లేని విషయం. తెలుగు ప్రజల జీవన సర్వస్వం జానపద గేయాలలో వాటిని విక్షిప్తం చేసి పరిరక్షించుకోవడమూ వాటిని విశ్లేషించడమూ మన తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాల పేరిట దాచబడిన విజ్ఞానాన్ని వివరంగా తెలుసుకోవడమన్నమాట. తెలుగులో వెలుగులు విరజిమ్ముతున్న జానపదాలు. జనపదాలలో నివసించు జానపదుల నోట్లో పట్టి ఆ నోట నుండి ఈ నోటి వరకూ సాగి సర్వవ్యాపకమవడం గమనించదగ్గ విషయం. భాష అనునది అలవోకగా, చాలా సులభతరంగా పాడుకోవడానికి వీలుగా ఉండేదై జానపదుల జీవన గమనంలో చినస్థాయిని అందుకున్నది. ఈ విధంగా జానపదులు వాడే మాటల్లో, పలుకబడుల్లో సామెతలలో, పొడుపు కథలలో ఈ విధంగా జానపద సాహిత్యమంతటా భాష అనునది ఎంతో సౌమ్యతను కల్గి ఉందని మనం నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు.

## ఆధార గ్రంథాలు:

1. జానపద సాహిత్య సంపద - గుత్తి నరసింహులు
2. తెలుగు జానపద గేయగాధలు- తెలుగు అకాడమి 3. ఉచిత గురుకుల్ ఎడ్యుకేషన్ అనువర్తనం 4. సమగ్ర ఆంధ్ర సాహిత్యం 4వ సంపుటం - సి.నా.రే.